



గంధమహోత్సవం

ప్రజాశక్తి-పొదలకూరు



పట్టణంలోని విఘ్నేశ్వర కాలనీలోని శ్రీశ్రీశ్రీ హజరత్ ఖాదర్ వలి దర్గా 26వ గంధమహోత్సవ కార్యక్రమం గురువారం రాత్రి నిర్వాహకులు అంగరంగవైభవంగా నిర్వహించారు.దర్గా వద్ద నుంచి స్వామి వారి గంధం మేళతాళాలతో, తప్పెట్లతో, ఫకీర్త వాయిద్యాలతో, డి.జె సౌండ్స్, బాణా సంచా వేడుకలతో, పూల అలంకరణలతో, గుర్రం మీద నుండి బయలుదేరి బస్టాండ్ వెళ్లి తిరిగి దర్గా వద్దకు చేరింది. అధిక సంఖ్యలో భక్తులు గంధ మహోత్సవంలో పాల్గొన్నారు.

ఓటుకు చివరి కసరత్తు..!

..22న తుది జాబితా విడుదల

..ఏ క్షణమైనా ఎన్నికల నోటిఫికేషన్

..సార్వత్రిక ఎన్నికల ఫీవర్

సార్వత్రిక ఎన్నికలకు జిల్లా అధికార యంత్రాంగం సిద్ధమవుతోంది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అధికారులు తుది ఓటర్లు జాబితా సిద్ధం చేసే పనిలో బిజీబిజీగా ఉన్నారు. 22న సోమవారం ఫైనల్ ఓటర్ల జాబితా ప్రచురించనున్నారు. అన్నమయ్య కలెక్టర్‌పై ఎన్నికల సంఘం తీసుకున్న చర్యలతో అధికార యంత్రాంగంలోనూ వణుకు మొదలైంది. అధికారపార్టీ నేతలు చెప్పినట్లు కాకుండా ప్రజాస్వామ్యయుతం వ్యవహరించాలనే ధోరిణి కనిపిస్తోంది. జిల్లా వ్యాపితంగా 19.11 లక్షల మంది ఓటర్లు ఉండగా, కొత్తగా 97 వేల మంది ధరఖాస్తు చేసుకున్నారు. ఇందులో రూ.71వేలు ఆమోదం పొందాయి. ఓటర్ల తొలగింపునకు 1.61 లక్షలు ధరఖాస్తులు వచ్చాయి. ఇందులో 1.22 ఆమోదం తెలిపారు. మొత్తం పరిశీలించిన తరువాత 8 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 21.05లక్షల వరకు ఓటర్లు ఫైనల్ అయ్యేలా కనిపిస్తోంది. 22న తుది జాబితా కలెక్టర్ ప్రకటించనున్నారు..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

పార్లమెంట్, అసెంబ్లీ ఎన్ని కలకు వేళ అయినట్లు కనిపిస్తోంది. అయోధ్యలో రామమందిరం ప్రారంభం తరువాత ఆ జోష్‌లో పార్లమెంట్ ఎన్నికలకు వెళ్లాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. ఇదే సమయంలో అసెంబ్లీ ఎన్నికలకు నోటిఫికేషన్ వస్తుందని తెలుస్తోంది. జనవరి చివరి, లేదా ఫిబ్రవరి మొదటి వారంలో నోటిఫికేషన్ వస్తుందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం సిద్ధం కావాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పోలింగ్‌బూత్‌లు, ఓట్లు, ఫైనల్ చేయాలని చెప్పడంతో జిల్లా అధికార యంత్రాంగం మొత్తం అదే పనిలో ఉంది. రాజకీయ పార్టీలు



మాట్లాడుతున్న కలెక్టర్

ప్రచారంలోకి వెళ్లాయి. జిల్లా వ్యాపితంగా ఏప్రిల్ 15 నుంచి ఆగస్టు 21 వరకు ఇంటింటికి వెళ్లి సర్వేచేసి, నూతన ఓట్లు నమోదుచేశారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ హక్కు కల్పించారు. మరణించిన వారి పేర్లు తొలగించాలని ధరఖాస్తులు తీసుకున్నారు. తొలి ముసాయిదాను అక్టోబర్ 28న విడుదల చేశారు. జిల్లాలోని 37 మండలాలు 2317 పోలింగ్ కేంద్రాలు ప్రతిపాదించారు. కందుకూరు, కావలి, ఆత్మకూరు, కోవూరు, నెల్లూరు సిటి, నెల్లూరు రూరల్, సర్వేపల్లి, ఉదయగిరి నియోజకవర్గాల్లో పురుషులు 9.36 లక్షలు,, స్త్రీలు 9.75 లక్షలు ఓటరులు ఉన్నారు. ఇవి కాకుండా కొత్తగా 71 వేల కొత్త ఓటర్లు చేర్చారు. మరో 1.22 లక్షలు మరణించిన వారు, డూప్లికేషన్, ఓట్లు ఉన్నాయి. మొత్తంగా 21.05 లక్షల ఓటర్లు తుదిజాబితాలో ఉండే అవకాశా లున్నాయి. పక్కాగా విచారించి, తుది జాబితా సిద్ధం చేయాలని చెప్పడంతో అదికార యంత్రాంగం ఆ పనిలో ఉంది. 22న సాయంత్రానికి తుది ఓటర్లు జాబితా ప్రకటిం చనున్నారు. గత ఉప ఎన్నికల్లో తిరుపతి ఎంపి స్థానంలో ఓటర్లతో తప్పులు వచ్చాయనే కారణంగా అప్పటి ఐఎఎస్ అధికారి గిరీష్‌ను ఎన్నికల సంఘం సస్పెండ్ చేసింది. ఈ నిర్ణయంతో అధికారుల్లో కొంత అలజడి కనిపిస్తోంది. తప్పులు లేకుండా జాబితా విడుదల చేయాలని కసరత్తు చేస్తున్నారు.

బాబును కలిసిన 'ఆనం'..!


ఉత్కంఠకు తాత్కాలిక తెర

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి: సీనియన్ రాజకీయ నేత, వెంకటగిరి ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డి శుక్రవారం టిడిపి అధినేత చంద్ర బాబు నాయుడును కలిశారు. మూడు నెలుగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్న ఆనం రావనారాయణరెడ్డి తన టికెట్ విషయంలో అలిగినట్లు ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో 'రా కదలిరా' సభ ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని వెంకటగిరి నియోజక వర్గంలో పట్టణంలో జరిగింది. స్థానిక ఎంఎల్ఎగా ఉన్న ఆనం రామ నారాయణరెడ్డి అందరిని విస్మయానికి గురిచేస్తూ ఉదయం 10 గంటలకే వెంకటగిరి చేరుకున్నారు. స్థానిక అర్అండ్‌బి అతిథి గృహానికి వెళ్లిన ఆయన స్థానిక నేతలతో కలిశారు. అనంతరం హెలిప్యాడ్ వద్దకు వెళ్లి చంద్రబాబునాయుడుకి



పుష్పగుచ్చం అందజేస్తున్న దృశ్యం

పుష్పగుచ్ఛమిచ్చి కలిశారు. అనంతరం వెంకటగిరిలో జరిగిన బహి రంగసభలో చంద్రబాబు నాయుడు ఓ వైపు ఆనం రామ నారాయణరెడ్డిని మరో వైపు కురుగొండ్ల రామకృష్ణను కూర్చో బెట్టుకున్నారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి చేయడానికి ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని ఆనం రామ నారా యణరెడ్డి పిలుపునిచ్చారు మూడు నెలల నుంచి మౌనంగా ఉన్న ఆయన బాబు వద్ద ప్రత్యక్షమై, పార్టీ విజయానికి కృషిచేయాలని చెప్పడంతో ఆపార్టీ నేతల్లో ఉన్న ఉత్కంఠకు తెరపడింది. సీటు విషయంలో ఏమీ చెప్పినట్లు, తేల్చినట్లు కనిపించడం లేదు. పార్టీలో కొనసాగడం మాత్రం ఖాయంగా కనిపిస్తుంది.



ఎసిబి వలలో విఆర్‌ఒ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని పెద్దబ్బీపురం సచివాలయం విఆర్‌ఒ ఎం.హజరతయ్య శుక్రవారం లంచం తీసుకుంటుండంగా ఎసిబి అధికారులకు పట్టుబడ్డాడు. ఎసిబి అధికారులకు ఫిర్యాదు చేసిన మలిశెట్టి పూర్ణచందర్ రావు మాట్లాడుతూ తమ పూర్వీకులు నుంచి 4 ఎకరాల భూమి కలదు. ఈ భూమి మొత్తం తన అన్న మలిశెట్టి కోటేశ్వర రావు పేరున 1-బి, అడంగల్‌లో నమోదై ఉందని తెలిపారు. తనవాటా రెండుఎకరాలు భూమి తన పేరున ఎక్కించుకున్నానని తెలిపారు. తన అన్నకు వచ్చిన రెండు ఎకరాలు కూడా తాను కొనుగోలు చేశానని, వీటిపై తన అన్న లిఖిత పూర్వకంగా రాసి ఇచ్చాడని తెలిపారు. ఈ వివరాలను విఆర్‌ఒ హజరత్తయ్యకు తెలుపగా పెద్ద మొత్తంలో లంచం అడిగాడని తెలిపారు. ఎన్నిసార్లు బతిమలాడిన తన మొర అలకించలేదన్నారు. చేసేదేమీ లేక ఎసిబి అధికారులను సంప్రదించినట్లు తెలిపారు. రూ.15వేలు లంచం తీసుకుంటుండంగా విఆర్‌ఒ హజరత్తయ్యను ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

విజయవాడకు తరలిన వైసిపి నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో భారతదేశంలోనే అతిపెద్ద భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పాన్ని విజయవాడ నడిబొడ్డున నిర్మించిన విషయం తెలిసిందే. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అంబేద్కర్ స్మృతి వనం పనులు పూర్తిచేసి శుక్రవారం జాతికి అంకితం చేయనున్న నేపథ్యంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆదేశాలతో నాయకులు వెళ్లారు.

అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-నెల్లూరు




మాట్లాడుతున్న సిఐటియు నగర కార్యదర్శి నాగేశ్వరరావు

అంగన్వాడీల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ వద్ద అంగన్వాడీలు చేస్తోన్న నిరసన దీక్షలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. జిల్లా చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 39 రోజుల నుంచి అంగన్వాడీలు సమ్మె చేస్తున్నారన్నారు. అయినా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సిగ్గుచేటని విమర్శించారు. వారి సమస్యలను పరిష్కరించకపోగా ఎస్మా చట్టాన్ని ప్రయోగించి వారిని లొంగ తీసుకోవాలని ప్రయత్నించడం ఈ ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటం చేసే హక్కు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్నామన్నారు. ఈ హక్కు రాజ్యాంగం కల్పించిందన్నారు. ప్రభుత్వం ఇది గుర్తించి అంగన్‌వాడీల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గతంలో అంగన్‌వాడీలపై ఎస్మా చట్టాన్ని అమలు చేసిన అన్ని ప్రభుత్వాలను ఉద్యోగులు ఇంటికి పంపించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడడం దుర్మార్గమన్నారు. అంగన్వాడీలు లక్ష కుటుంబాలు ఉంటే వారికి అండగా మహిళా సంఘాలు, ప్రజా సంఘాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీ సమస్యలపై తక్షణమే స్పందించి పరిష్కరించకపోతే రానున్న ఎన్నికల్లో వైసిపికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. రాష్ట్రంలో లక్షా ఆరువేల మంది అంగన్వాడీలు పండుగలు, పబ్బాలు జరుపుకోకుండా రోడ్లపై ఉన్న ఈ ప్రభుత్వానికి మనసు కరగకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వం నామమాత్రంగా అంగన్‌వాడీ యూనియన్ నాయకులను చర్చలకు ఆహ్వానించడం తప్ప సమస్య పరిష్కార దిశగా చర్చలు నిర్వహించకుండా మొండిగా వ్యవహరిస్తుందన్నారు. అంగన్వాడీలేమీ అలవిమాలిన కోర్కెలు కోరడం లేదని, పాదయాత్ర సందర్భంగా జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయమని పోరాడుతున్నారన్నారు. ప్రభుత్వ సలహాదారులు, మంత్రులు చర్చల పేరుతో చెప్పింది చెబుతూ కాలయాపన చేస్తున్నారన్నారు. తెలంగాణతో సమానంగా ఆంధ్రప్రదేశ్‌లోని అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, రిటైర్మెంట్ వయోపరిమితిని, ప్రమోషన్ వయోపరిమితిని పెంచాలని, మినీ అంగన్వాడి సెంటర్లను మెయిన్ సెంటర్లుగా ప్రమోట్ చేయాలని, మినీ అంగన్వాడీలను వర్కర్లుగా గుర్తించాలని, విధి నిర్వహణలో ఉంటూ మరణించిన వారికి ఐదు లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని, బీమా సౌకర్యం కల్పించాలని, సత్వరమే ప్రభుత్వం స్పందించి అంగన్వాడీలతో చర్చలు జరిపి వారి డిమాండ్లు పరిష్కరించడంతోపాటు జారీ చేసిన నోటీసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె. అజయ్ కుమార్, రూరల్ అధ్యక్షులు కొండా ప్రసాద్, నాయకులు కె.సురేష్, అంగన్‌వాడీ వర్కర్ యూనియన్ నాయకులు సంపూర్ణమ్మ, సుమతి, మల్లెమ్మ, రమాదేవి, కల్పన ,ఉష, వెంకటకుమారి, శాంతి, రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు వైసిపి అభ్యర్థిగా మహీధర్ రెడ్డి ఖరార్

ఊపిరి పీల్చుకున్న వైసీపీ శ్రేణులు
ఎంఎల్‌ఎ కార్యాలయం వద్ద కార్యకర్తల కోలాహలం

ప్రజాశక్తి-కందుకూరు



కందుకూరు నియోజకవర్గ వైసిపి అభ్యర్థిగా మానుగుంట మహీధర్ రెడ్డి ఖరారయ్యారు. పార్టీ అధిష్టానం నుంచి ఆయనకు ఈ మేరకు స్పష్టమైన సంకేతాలు అందాయి. దీంతో కందుకూరులోని మహీధర్ రెడ్డి క్యాంపు కార్యాలయం శుక్రవారం సాయంత్రం కోలాహలంగా మారింది. మహీధర్ రెడ్డి ప్రస్తుతం కందుకూరు వైసిపి శాసనసభ్యుడు. మహీధర్ రెడ్డి కి బదులు ఈసారి వెనకబడిన తరగతుల సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులకు పార్టీ అభ్యర్థత్వం లభిస్తుందని మూడు వారాలుగా నియోజకవర్గంలో పుకార్లు షికార్లు చేశాయి. దీంతో యాదవ సామాజిక వర్గానికి చెందిన పలువురు నాయకులు తమకు కందుకూరు వైసిపి అభ్యర్థిత్వం ఇవ్వాలంటూ జగన్మోహన్ రెడ్డి బందాన్ని కలిశారు. ఈ నేపథ్యంలో వైసిపి అధిష్టానం గుర్వవారం మహీధర్ రెడ్డిని తాడేపల్లి లోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయానికి పిలిచారు. మహీధర్ రెడ్డి తో జగన్మోహన్ రెడ్డి మాట్లాడారు. రెండు రోజుల తర్వాత కందుకూరు అభ్యర్థి ఎంపిక చేస్తామని మహీధర్ రెడ్డితో జగన్మోహన్ రెడ్డి చెప్పారు. అయినా గురువారం రాత్రి పొద్దుపోయిన తర్వాత అధిష్టానం మహీధర్ రెడ్డిని మళ్లీ కందుకూరు నియోజకవర్గం నుంచి ఎన్నికల బరిలో దించాలని నిర్ణయించింది. మూడు వారాల గందరగోళ సమస్య పోవడంతో నియోజకవర్గంలోని వైసిపి కార్యకర్తలు ఊపిరి పీల్చుకున్నారు.ఇప్పటికి నాలుగు సారు కందుకూరు నుంచి ఎంఎల్ఎగా మహీధర్ రెడ్డి విజయం సాధించిన విషయం తెలిసిందే.మూడు సార్లు కాంగ్రెస్ నుంచి,ఒకసారి వైసీపీ నుంచి పోటీ చేసి గెలిచారు.మరోసారి వైసీపీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో దిగబోతున్నారు.

యునాని మందులు పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లూరు

గుడ్లూరులోని ప్రభుత్వ యునాని వైద్యశాల డాక్టరు ప్రియదర్శిని మండలంలోని కొత్తపేట గ్రామంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరంలో యునాని మందులు రోగులకు ఉచితంగా పంపిణీ చేశారు. కీళ్ల జబ్బులు, మోకాళ్ల నొప్పులు తదితర మందులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టరు ప్రియదర్శని మాట్లాడుతూ యునాని వైద్య మందులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



ప్రోత్సాహాలు ఇస్తున్న ఇంటూరి నాగేశ్వరరావు

ఎన్‌టిఆర్ ఆశయాలు కొనసాగిస్తాం

ప్రజాశక్తి-కందుకూరు

తెలుగుదేశంపార్టీ అధికారిక యాప్ మన టీడీపీ ద్వారా సోషల్ మీడియాలో పార్టీకి సంబంధించిన సమాచారాన్ని విస్తత ప్రచారం చేసి టాస్క్ లు పూర్తి చేసిన కార్యకర్తలకు కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం ప్రోత్సాహకాలు అందజేశారు. మన టిడిపి యాప్ వినియోగించి, లక్ష నుంచి మూడున్నర లక్షల వరకు పాయింట్లు పొందిన 11 మంది కార్యకర్తలకు సైకిల్ నమూనా బహుమతులను అందజేశారు. 30 వేల నుంచి 90 వేల వరకు పాయింట్లు పొందిన పదిమంది కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ జెండా నమూనా బహుమతులను అందించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ, రాబోవు ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ పార్టీ ఆదేశాలను పాటిస్తూ, నేటి ప్రభుత్వ వైఫల్యాలను విస్తతంగా సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయాలని కోరారు.

అదే విధంగా మన టీడీపీ యాప్ ను ప్రతి కార్యకర్త, నాయకుడు తప్పక వినియోగించేలా కషి చేయాలన్నారు. తెలుగుదేశం పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని, అందుకు ప్రోత్సాహక బహుమతులు పొందిన వారే ఉదాహరణ అని అన్నారు. భవిష్యత్తులో మరింత కష్టపడి, రాబోయే ఎన్నికల్లో కందుకూరు నియోజకవర్గంలో పార్టీ గెలుపు కోసం కషి చేయాలని వారికి సూచించారు. కందుకూరు పట్టణ ఐటిడిపి అధ్యక్షుడు వలేటి వెంకటేశ్వరరావు, క్లస్టర్ ఇన్చార్జ్ ఉమ్మనేని సుబ్బారావు, మోతుకూరి పర్వతాలు, 4వ వార్డు అధ్యక్షుడు మచ్చా మనోహర్, పోలుబోయిన వెంకట శివకష్ణ, నాదెండ్ల మధు, నియోజకవర్గ ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి ముళ్ళపాటి మహేష్, దివి హరిబాబు, భవనాసి వెంకటేశ్వర్లు, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, మాదాల గురుబ్రహ్మం, కాకర్లపూడి నాగరాజు, అల్లం మధు చౌదరి, హారిక, చల్లా మహేష్, కల్లూరి శైలజ, ముప్పరాజు మాధవ లకు ఆయన ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా, పట్టణ ఉపాధ్యక్షుడు వడ్డెళ్ళ రవిచంద్ర, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ సలాం, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు సవిడి బోయిన వెంకటకష్ణ, గుమ్మా శివ, మణికే మాల్యాద్రి ఇంకా పలువురు నాయకులు పాల్గొన్నారు.



వినికిడి మిషన్లు పంపిణీ

ప్రజాశక్తి-వలేటివారిపాలెం

వలేటి వారిపాలెం గ్రామంలో పంచాయతీ ఆఫీస్‌లో శుక్రవారం రామయ్య ఫౌండేషన్ ట్రస్ట్ ఉన్నం నళినీ దేవి ఆధ్వర్యంలో వినికిడిలోపం ఉన్నవారికి ఉచిత యంత్ర పరికరాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో మండల లోని ప్రజలు పాల్గొన్నారు.



మాట్లాడుతన్న ఎస్‌ఇ

29 నుంచి ప్రజాభిప్రాయ సేకరణ

ప్రజాశక్తి-నెల్లూరు

ఎపి విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్‌సి) 2024 - 25 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర విద్యుత్ సంస్థలు ప్రతిపాదించిన వార్షిక ఆదాయ అవసరాల నివేదికపై ఈ నెల 29 నుంచి 31వ తేదీ వరకు విశాఖపట్నం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టనుందని జిల్లా సూపరింటెండింగ్ ఇంజినీర్ వి. విజయన్ తెలిపారు. గురువారం విద్యుత్ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ విశాఖపట్నంలోని ఏపిఈఆర్‌సి కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తారని తెలిపారు .ప్రజాభిప్రాయ సేకరణ ప్రతిరోజూ ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు తిరిగి మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు షెడ్యూల్ ప్రకారం ఏపిఈఆర్‌సి అధికారులు విచారిస్తారన్నారు. ఉమ్మడి జిల్లా ప్రజలు తమ అభిప్రాయాలు తెలుపుటకు ఉమ్మడి జిల్లా విద్యుత్ శాఖ కేంద్రమైన విద్యుత్ భవన్ నందు ఉమ్మడి జిల్లాలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయాల్లోనూ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అవసరం అయితే ఫిబ్రవరి 1వ తేదీన ఏపిఈఆర్‌సి అధికారులు ప్రజాభిప్రాయ సేకరణ కొనసాగిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని విద్యుత్ టారిఫ్ పై తమ అభిప్రాయాలు తెలియజేయాలన్నారు.

పారదర్శకంగా అసైన్డ్‌మెంట్ భూములకు పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి-పొదలకూరు



జిల్లాలో పారదర్శకంగా అసైన్డ్‌మెంట్ భూములకు పట్టాలు పంపిణీ చేశామని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం పొదలకూరు ఆర్‌అండ్‌బి అతిథి గహంలో ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా పారదర్శకంగా అసైన్డ్‌మెంట్ భూములు పంపిణీ చేశామని, ఒక్క సెంటు భూమి ఉన్న రైతుకు కూడా పూర్తిస్థాయిలో హక్కులు కల్పించి పట్టాలు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. సర్వేపల్లి నియోజకవర్గంలో దశాబ్దాలుగా పెండింగ్‌లోని భూ సమస్యలకు పరిష్కార మార్గం చూపించామన్నారు. అసైన్డ్‌మెంట్ భూములకు సంపూర్ణ హక్కులు కల్పించినట్లు చెప్పారు. వెంకటాచలం మండలంలో 2041 మంది రైతులకు 2193 ఎకరాలు, మనుబోలు మండలంలో 859 మంది రైతులకు 1088 ఎకరాలు, పొదలకూరు మండలంలో 1939 మందికి 2910 ఎకరాలు, తోటపల్లి గూడూరు మండలంలో 215 మందికి 171 ఎకరాలు, మనుబోలు మండలంలో 391 మందికి 310 ఎకరాలు సర్వేపల్లి నియోజకవర్గం లో ఇప్పటివరకు మొత్తం 6615 ఎకరాల అసైన్డ్‌మెంట్ భూములకు పట్టాలను పంపిణీ చేసి రైతులకు సంపూర్ణ హక్కులు కల్పించినట్లు చెప్పారు. మరో వెయ్యి ఎకరాలకు త్వరలో పట్టాలు అందజేస్తామని వెల్లడించారు. కొంతమంది వాస్తవాలు తెలుసు కోకుండా అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారన్నారు. సమాచార హక్కు చట్టం కింద సేకరించిన పూర్తి భూముల సమాచారాన్ని మీడియా ఎదుట వెల్లడించారు. ఎక్కడా పొరపాట్లు లేకుండా అర్హులైన ప్రతి ఒక్క రైతుకు హక్కులు కల్పిస్తూ పట్టాలు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు.కార్యక్రమంలో పొదలకూరు జెడ్‌పిటిసి తెనాలి నిర్మలమ్మ, వైసిపి నాయకులు పి.రమణారెడ్డి, కె.చిన్న బ్రహ్మయ్య, సోమా అరుణ, చంద్రశేఖర్ రెడ్డి, వాకాటి శ్రీనివాసులు రెడ్డి, మద్దిరెడ్డి రమణారెడ్డి, సోమా భాస్కర్, ఎం. శేఖర్, ఎస్‌కె అంజాద్, సిహెచ్. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

22న తుది ఓటర్ల జాబితా ప్రచురణ

ప్రజాశక్తి-నెల్లూరు



వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్, తదితరులు

ఈనెల 22వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురణ చేసి, అదే రోజున గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి వారికి అందజేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఎంకే మీనా జిల్లా కలెక్టర్లకు సూచించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుంచి కలెక్టర్లతో ఓటర్ల తుది జాబితా ప్రచురణ, పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాల కల్పనపై తీసుకున్న చర్యలు, పోలింగ్ సిబ్బంది డేటా బేస్, ఈసీఐ నిబంధనల ప్రకారం బదిలీలు, జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహణ, ఆర్వోలు ఏఆర్వోలకు శిక్షణ తదితర అంశాలపై మీనా కలెక్టర్లతో సమీక్ష చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కలెక్టరేట్‌లోని శంకరన్ హల్ నుంచి కలెక్టర్ ఎం. హరి నారాయణన్,జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, డి ఆర్ ఒ లవన్న పాల్గొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎంకే మీనా కలెక్టర్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ నెల 22వ తేదీ రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి తుది ఓటర్ల జాబితా హార్డ్ కాపీ తో పాటు సిడి రూపంలో అందజేయ చేయాలన్నారు. పార్టీల నుండి ,వ్యక్తుల నుండి, మీడియాలో వచ్చిన ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను ఆ సమావేశంలో వారికి వివరించాలన్నారు. జీరో, ఒకే డోర్ నంబర్ తో పది ఓట్లకు పైగా ఉంటే ఏ విధంగా సరి చేశారో వివరించాలన్నారు.పోలింగ్ కేంద్రాలుగా వినియోగిస్తున్న పాఠశాలలు కార్యాలయాలలో మౌలిక సదుపాయాలు లేని చోట త్రాగునీరు ,టాయిలెట్స్, విద్యుత్ ,లైట్స్, ఫ్యాన్లు, రాంపుల సౌకర్యం ఈనెల 31 వ తేదీన నాటికి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

25న జాతీయ ఓటర్ల దినోత్సవం

ఈనెల 25వ తేదీన 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో, మండల, నియోజకవర్గ, జిల్లా కేంద్రాలలో నిర్వహించి ఓటర్ల ప్రతిజ్ఞ తీసుకోవాలన్నారు. అలాగే అన్ని కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించి యువత చేత ప్రతిజ్ఞ తీసుకోవాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సిపిఓ ఏ ఎస్ రాజు, ఎన్ఐసి అధికారి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సిసి అధికారి బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-నెల్లూరు



సన్మానిస్తున్న దృశ్యం

10 ఆంధ్ర నేవల్ యూనిట్ ఎన్ సి.సి. కార్యాలయ అధికారిగా గణేష్ జి.బాలాజీ బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం కొండాయపాళెం, స్నేహనగర్ ప్రాంతంలోని కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. గడిచిన రెండు సంవత్సరాలుగా 10 ఆంధ్రా నేవల్ యూనిట్ ఎన్‌సిసి కార్యాలయ అధికారగా విధులు నిర్వహించిన వినయ్ రామచంద్రన్ కర్ణాటక రాష్ట్రంలోని మైసూరు-3 విభాగానికి బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో ఖాళీగా ఉన్న 10 ఆంధ్ర నేవల్ యూనిట్ ఎన్‌సిసి నెల్లూరు కార్యాలయ అధికారి పోస్టుకు మహారాష్ట్ర , బొంబాయి ప్రాంతానికి చెందిన ఇండియన్ నేవల్ షిప్ విపుల నుంచి లెఫ్టినెంట్ కమాండర్ గణేష్ జి.బాలాజీని బదిలీ చేస్తు అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఇరువురు లెఫ్టినెంట్ కమాండర్లకు "ఆత్మీయ వీడుకోలు- స్వాగతం" కార్యక్రమం కార్యాలయంలో ఏర్పాటు చేసి వినయ్ రామచంద్రన్, ఐశ్వర్య దంపతులకు వీడ్కోలు పలుకుతూ వారి సేవలను కొనియాడుతూ అభినందిస్తూ శాలువా పూల మాలలతో జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. అనంతరం నూతన కమాండర్ గా విచ్చేసిన గణేష్ జి. బాలాజీ గారికి స్వాగతం పలుకుతూ శాలువా,జ్ఞాపిక,పుష్ప గుచ్చాలతోఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 24 ఆంధ్ర బెటాలియాన్ కల్నల్ కామండింగ్ ఆఫీసర్ సునీల్ కుమార్ విచ్చేసి ఇరువురికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేట్ ఎన్ సి సి ఆఫీసర్లు గుండాల నరేంద్ర బాబు, సి. వి. నాగరాజు, విద్యాసాగర్, మస్తానయ్య, కేర్ టేకర్ ఆఫీసర్లు దివ్య, నాగరాజు, కొండారెడ్డి, రమణ, న్యామ తుల్లా, ఆరోరా, సురేష్,సాయి శంకరి, కార్యాలయం సూపరింటెండెంట్ ముకుంద సాగర్, షహనాజ్, సుజాత,ఎస్. ఎం. ఐ రామన్, పి. ఐ. స్టాఫ్ ఈశ్వర్ రావు, భూపేంద్ర కుమార్, బగేల్, సునీల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ లేని ప్రాంతాలు..

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు టౌన్ లోని మధురానగర్ , రామానాయుడు నగర్, విప్పగుంట రోడ్డులో లైన్ వర్క్ జరుగుతుందువలన విద్యుత్ సరఫరా శనివారం ఉదయం 9:30 నుంచి సాయంత్రం 04:00 వరకు నిలుపుదల చేయబడునని అసిస్టెంట్ ఇంజినీర్ టీవి నరసింహం తెలిపారు. ఈ ఫీడర్ కింద ఉన్న కస్తూరిబా గాంధీ స్కూల్,తానికొండ వారి కష్టాలు, రామానాయుడు నగర్, మధురానగర్, వెంకటాద్రిపాలెం, కనిగిరి రోడ్డు సామిల్స్ ప్రాంతము, బిలాల్ నగర్, లంబాడి డొంక, ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్, దుబగుంట ప్రాంత ప్రజలు విద్యుత్ శాఖ వారికి సహకరించాలని కోరారు.

మృతుని కుటుంబానికి నివాళులు

ప్రజాశక్తి-కందుకూరు



మండలంలోని కొండికందుకూరు గ్రామంలోని క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు రెబ్బవరపు మాల్యాద్రి తండ్రి రాఘవులు శుక్రవారం మృతిచెందారు. కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు రాఘవులు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, పలువురు నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

'జగనన్న సురక్ష'తో మెరుగైన వైద్యం

ప్రజాశక్తి-మర్రిపాడు : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని ఎంపిడిఒ నాగమణి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని తిక్కవరంలో రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి అనారోగ్యంతో ఉన్న వారిని గుర్తించి వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఏడు రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కన్వీనర్ సుబ్బిరెడ్డి, జిల్లా జెసిఎస్ కన్వీనర్ సిద్ధారెడ్డి మోహన్ రెడ్డి, ఎంపిటిసి బత్తల గీత, జిల్లా రైతు విభాగం సెక్రటరీ గంగినేని రవీంద్రబాబు, జిల్లా సేవాదళ్ సెక్రటరీ చంద్ర నారాయణస్వామి, స్థానిక సర్పంచ్, ఎంపిటిసి గీత, వైసిపి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ చెవుల శ్రీనివాసులు యాదవ్, అల్లంపాడు గ్రామ సచివాలయ కన్వీనర్ షేక్ మౌలాలి, వైద్యాధికారిణి డాక్టర్ శాంతి, గంగినేని శ్రీనివాసులు, గ్రామ సచివాలయ, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ముగిసిన క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి-మర్రిపాడు : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఆదాల ఆంధ్రా మండలస్థాయి ఫైనల్ క్రికెట్ పోటీలు శుక్రవారం జరిగాయి. ఈ క్రికెట్ పోటీల్లో మండలంలోని సింగనపల్లి, పొంగూరు జట్లు పాల్గొన్నగా తొలత బ్యాటింగ్ చేసిన సింగనపల్లి జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 51 పరుగులు చేసింది. 52 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పొంగూరు క్రికెట్ జట్టు 5పరుగుల తేడాతో ఓటమి పాలైంది. ఈ పోటీల్లో గెలుపొందిన సింగనపల్లి క్రికెట్ జట్టు మండల స్థాయిలో జరిగిన ఫైనల్ పోటీల్లో గెలుపొంది నియోజకవర్గస్థాయి ఆడుదాం ఆంధ్ర క్రికెట్ పోటీల్లో అర్హత సాధించింది. నియోజకవర్గ స్థాయి అర్హత సాధించిన సింగనపల్లి జట్టుకు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలియజేశారు. నియోజకవర్గస్థాయిలో జరిగే క్రికెట్ పోటీల్లో గెలుపొంది జిల్లాస్థాయికి అర్హత సాధించాలని పలువురు ఆకాంక్షించారు.

వంగవీటి రంగా విగ్రహస్థాపనకు విరాళం

ప్రజాశక్తి-కావలి : కావలిలో ప్రతిష్ఠించనున్న వంగవీటి రంగా విగ్రహం ఏర్పాటు కోసం రూ.10 లక్షల విరాళాన్ని అందజేస్తానని పసుపులేటి సుధాకర్ సతీమణి పసుపులేటి సుగుణమ్మ ప్రకటించారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ కాపు ఆడపడుచుగా విగ్రహ ప్రతిష్టకు తన వంతుగా రూ.10లక్షల విరాళాన్ని అందచేయనున్నట్లు తెలిపారు. కావలి పట్టణంలో జరిగిన వంగవీటి మోహనరంగ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ సమావేశంలో పాల్గొన్న సుగుణమ్మ ఉద్వేకపూరితంగా భారీ విరాళాన్ని ప్రకటించారు. అవసరం ఉంటే విగ్రహ ప్రతిష్టకు మరో రూ.10లక్షలను కూడా అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. కాపు భవన్, కళ్యాణ మండపాల నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకరిస్తానని హామీనిచ్చారు. కాపుల ఆడపడుచుగా కాపుల సంక్షేమం కోసం అన్ని విధాల తాను కృషి చేస్తానని పసుపులేటి సుగుణమ్మ పేర్కొన్నారు. భారీ విరాళాన్ని ప్రకటించి, కాపు భవన్, కళ్యాణ మండపం నిర్మాణానికి సహకరిస్తానని, కాపుల సంక్షేమానికి అన్నివిధాల అందుబాటులో ఉంటానని పసుపులేటి సుగుణమ్మ చెప్పడంతో కాపు సంక్షేమ సంఘం నేతలు హర్షం వ్యక్తం చేశారు. నిస్వార్థంగా పసుపులేటి కుటుంబం చేస్తున్న సేవలను కొనియాడారు.

ఆటల పోటీలతోనే సంక్రాంతి

ప్రజాశక్తి-బిట్రగుంట : ప్రతి సంవత్సరం ఆటల పోటీలతోనే సంక్రాంతి పండుగ మొదలవుతుందని కావలి శాసనసభ్యుడు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బోగోలు పంచాయతీ కమ్మపల్లి వీధిలో జరిగిన పురుషులకు, స్త్రీలకు జిల్లా స్థాయి చెడుగుడు పోటీలను బోగినేని ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. చెడుగుడు పోటీలలో పురుషుల మొదటి బహుమతి విడవలూరు రూ.20వేలు, రెండవ బహుమతి అల్లూరు రూ.15వేలు, మహిళలకు మొదటి బహుమతి అల్లూరు రూ.5వేలు, రెండో బహుమతి డిబిడబ్ల్యు కాలేజ్ నెల్లూరు రూ.4000 గెలుపొందారు. పురుషులకు, మహిళలకు బెస్ట్ అఫెన్స్, డిఫెన్స్ విజేతలకు ఒక్కొక్కరికి రూ.5వేల బహుమతులను ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అందజేశారు. మేకల శ్రీను, స్వాతి, మేకల కిరణ్ కుమార్, శ్యామ్ సుధాకర్ యూత్ ఆర్గనైజేషన్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువులు వితరణ

ప్రజాశక్తి-బిట్రగుంట : కావలి మండలంలోని సిరిపురం వాసులు ముక్కు కొండమ్మ-సుబ్బయ్యలు జ్ఞాపకార్థం వారి కుమారులు, కోడళ్లు, కుమార్తెలు సుబ్రమణ్యం, తిరుమలు, రమణమ్మ, కనకమ్మ సుధారాణి ఆనాథ ఆదరణ కేంద్రానికి 4 ఫ్యాన్స్, కూరగాయలు, బియ్యం వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా కుమారుడు తిరుమల మాట్లాడుతూ తన తల్లిదండ్రుల పేర్లపై ఆదరణ కేంద్రానికి వితరణ ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఆదరణ కేంద్రం డైరక్టర్ డాక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావు వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సుబ్బయ్య కుటుంబ సభ్యులు, ఆదరణ కేంద్రం సభ్యులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : నేషనల్ యూత్ డే వారోత్సవాల్లో భాగంగా నెహ్రూ యువ కేంద్ర నెల్లూరు వారి సహకారంతో 'హెల్ప్' సంస్థ డైరెక్టర్ వెంగమాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రాగూర్ పాఠశాల ఆవరణంలో శుక్రవారం బాల్య వివాహాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలలహక్కుల పరిరక్షణ వక్తృత్వపు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా ఎన్‌వైకె కోఆర్డినేటర్ డాక్టర్ మహేంద్ర రెడ్డి, బాల్య వివాహాలపై ఉదాహరణలతో కూడిన అవగాహన కార్యక్రమం చేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కె దొరస్వామిరెడ్డి, హెల్ప్ సంస్థ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

వార్డు సభ్యులకు శిక్షణ

ప్రజాశక్తి-ఉదయగిరి : గ్రామపంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై 17 పంచాయతీల వార్డు సభ్యులకు ఇఒపిఆర్‌డి మల్లికార్జున ఒక్కరోజు శిక్షణ కల్పించారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో వార్డు సభ్యులకు ఆయన గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక 2024-2025 సంవత్సరాల ప్రణాళికల తీర్మానం పలుఅంశాలపై అవగాహన కల్పించారు. ఈ ప్రణాళికలు ప్రతి పంచాయతీలో కార్యదర్శులు జనవరి 31లోగా ఆన్‌లైన్ ద్వారా పంపించిన పనుల వివరాలను నమోదు చేస్తారన్నారు. గుర్తించిన పనులకు మాత్రమే పంచాయతీ కార్యదర్శులు బిల్లులు చేయాల్సి ఉంటుందని అందుకు ప్రతి పంచాయతీలో వార్డు సభ్యులు గ్రామాల అభివృద్ధి కోసం చేపట్టే అభివృద్ధి ప్రణాళికలకు సహరించాలన్నారు. కార్యక్రమంలో 17 మండలాల వార్డు సభ్యులు పాల్గొన్నారు.

దర్గాలో హుండీ ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ఎఎస్‌పేటలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ హజరత్ సయ్యద్ ఖాజా రహమతుల్లా నాయబ్ రసూల్ వారి దర్గాలోని హుండీలను రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు శుక్రవారం వక్ఫ్‌బోర్డ్ రిజిస్ట్రా అధికారుల సమక్షంలో లెక్కింపును ప్రారంభించారు. రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ దర్గా పాలన వ్యవహారాలు చేపట్టి 11 నెలలు అవుతుండగా, ఈ 11 నెలలలో మొత్తం 14 హుండీలు చిన్నవి పెద్దవి నిండి ఉన్నాయని అందులో శుక్రవారం రెండు హుండీలను ఓపెన్ చేసి లెక్కింపును ప్రారంభించామని హుండీలన్నీ పూర్తయ్యేవరకు లెక్కింపు కొనసాగుతుందని దర్గా ఇ.ఒ. షేక్ మొహమ్మద్ హుస్సేన్ తెలిపారు. లెక్కింపులో తహశీల్దార్ పి లక్ష్మీనరసింహం, దర్గా సజ్జాద నషీన్ హఫీజ్ పాషా దర్గా ఇఒ-2 షేక్ షరీఫ్, స్టేట్ సూపరింటెండెంట్ షేక్ ఇబ్రహీం, షేక్ గౌస్ మహియుద్దీన్, నెల్లూరు ఒంగోలు ఇన్‌స్పెక్టర్లు ఖుదావన్ అహ్మద్ భాషా, అఫీల్ రవితేజ, సర్పంచ్ జిలాని భాషా, మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సంధాని భాషా, ఎంపిటిసి బిట్-2 షేక్ అఫ్జల్, గ్రామస్తుల పాల్గొన్నారు ఎఎస్ పేట ఎస్‌ఐ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

బస్సుయాత్ర విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి-కావలి : చంద్రన్న కార్మిక చైతన్య బస్సుయాత్రను విజయవంతం చేయాలని టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జోన్4 ఇన్‌ఛార్జ్ అంబూరు సింధూర కావలి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో తెలిపారు. టిఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు సారథ్యంలో సాగుతున్న "చంద్రన్న కార్మిక చైతన్య బస్సుయాత్ర" కార్యక్రమం కావలి నియోజకవర్గంలో 26, 27 తేదీలలో జరుగనున్నదన్నారు. సమావేశంలో టిడిపి ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, నియోజకవర్గ టిఎన్‌టియుసి అధ్యక్షులు షేక్ షరీఫ్, పట్టణ అధ్యక్షులు పసుపులేటి శాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

స్మృతివనాన్ని రాష్ట్రపతి ప్రారంభించాల్సింది..

ప్రజాశక్తి-కావలి : విజయవాడలో స్వరాజ్ మైదానంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ స్మృతివనం రాష్ట్రపతి చేతుల మీదుగా జరిపి ఉంటే బాగుండేదని దళిత సంఘాల సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం కావలి పట్టణం లోని ఆ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎస్.మల్లి మాట్లాడుతూ విజయవాడలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ స్మృతివనం ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించడం జగన్‌మోహనరెడ్డి మార్క్ అంబేద్కర్ అని సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి మెరుగ నాగార్జున చెప్పడం దురాకోరకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో జరుగుమల్లి విజయరత్నం, నారుబోయిన సుబ్బయ్య, గిరిజన నాయకుడు చౌటూరి విజయరత్నం, కత్తి లక్ష్మయ్య తదితులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల నిరసనలు



ఆత్మకూరులో నినాదాలు చేస్తున్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి-కావలి రూరల్ : అంగన్‌వాడీ వర్కర్ల డిమాండ్లను పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె కావలిలో శుక్రవారం 39వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఉదయగిరి రోడ్డు కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి సిఐటియు నాయకులు, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు పూలమాల వేసి నివాళ అర్పించారు. అనంతరం అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు డి.రఘురామయ్య, ఈ.రమాదేవి మాట్లాడుతూ తమ డిమాండ్లు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్నామని, ముఖ్యమంత్రి తమ డిమాండ్లు పరిష్కారానికి చొరవ చూపడం లేదన్నారు. సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య, వై.కృష్ణమోహన్, సిపిఎం నాయకులు జి.మధుసూదన్ రావు, పి తిరుపాలు, వ్యకాస నాయకులు బి మాల్యాద్రి, యుటిఎఫ్ నాయకులు బి శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : పాదయాత్రలో అంగన్‌వాడీ కార్యకర్తలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నెరవేర్చాలని అంగన్‌వాడీ కార్యకర్తలు ఆదివర పత్రం చేశారు. శుక్రవారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు సిఐటియు అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర జిల్లా కమిటీ పిలుపుమేరకు సమ్మెను కొనసాగించేందుకు అంగన్‌వాడీలు సిద్ధంగా ఉన్నారని తీర్మానం చేసి ఎట్టి పరిస్థితుల్లో వైసిపి ప్రభుత్వానికి తగ్గేది లేదని, సమస్యలు పరిష్కారించేంత వరకు తమ న్యాయమైన డిమాండ్ల కోసం సమ్మెను కొనసాగిస్తామని హెచ్చరించారు. సమస్యలు పరిష్కారం చూపకపోతే ప్రతీ కార్యకర్త పాదయాత్ర చేపట్టి విజయవాడకు తాడేపల్లికి చేరుకొని తమ నిరసనను వ్యక్తం చేస్తామన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కాకు వెంకటయ్య, ఫర్దిన్ భాషా, ప్రాజెక్ట్ అధ్యక్షురాలు ప్రమీల, నాయకురాలు రమాదేవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు సమస్యల పరిష్కారం కోసం గత 39రోజులుగా నుండి నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించడం లేదని అంగన్‌వాడీ నాయకులు పేర్కొన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు సిఐటియు నాయకులు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సిఐటియు మండల ఉపాధ్యక్షులు దేవదాస్, సిఐటియు మండల అధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య, రమణయ్య, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి పి.రాధమ్మ, రమణమ్మ, షకీలా, జమీలా, విజయమ్మ, విజయలక్ష్మి, రుతమ్మ, ప్రభావతి, శ్రీదేవి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : కోవూరులో అంగన్‌వాడీ కార్యాలయం ఎదుట 39వ రోజు శుక్రవారం అంగన్‌వాడీల దీక్షలు జయప్రదం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ జిల్లా కమిటీ సభ్యులు విజయమ్మ మాట్లాడుతూ ఎన్నికల ముందు అక్క, చెల్లెమ్మలు అన్న ముఖ్యమంత్రి అంగన్‌వాడీల పోరాటాలను కించపరిచే విధంగా జీవోలు, షోకాజ్ నోటీసులిస్తూ భయపెడుతున్నా రని తెలిపారు. అంగన్‌వాడీ మాత్రం పట్టువదలకుండా ధైర్యంగా పండగ రోజుల్లోనూ సమ్మె నిర్వహించారన్నారు. కుట్రలతో ఉద్యమాన్ని అణచివేయాలని ప్రభుత్వం రకరకాలుగా ప్రయత్నాలు చేస్తుందని తెలిపారు. మహిళలపై ప్రభుత్వం రోజులు గడుస్తున్న స్పందించక పోవడం సిగ్గుచేటు అని పేర్కొన్నారు. అంగన్‌వాడీల న్యాయమైన జీతం పెంపు డిమాండ్‌పై ప్రభుత్వం పరిష్కారం చూపకుండా, పోరాటాలు అపాలని ఉద్యమం అణచివేయాలని చూస్తే ప్రతిఘటించి తీరుతామన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు శేషయ్య, అర్షోక్, వెంకటసుబ్బయ్య, అంగన్‌వాడీ నాయకులు శేషమ్మ, సుభాషిణి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండల ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద అంగన్‌వాడీల సమ్మె 39వ రోజు జరిగింది. శుక్రవారం దీక్ష శిబిరాన్ని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుజాతమ్మ, రేవాణ బేగం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య, ఐద్వా మహిళా సంఘం జిల్లా కార్యదర్శి మస్తాన్‌బీ సందర్శించారు. అంగన్‌వాడీల అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో సిఐటియు అనంతసాగరం మండల కార్యదర్శి అన్వర్ బాషా, అంగన్‌వాడీ వర్కర్ అండ్ హెల్పర్ నాయకులు సునీత, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు : రాజ్యాంగ నిర్మాత అణగారినవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి అంగన్వాడీల వేతనాలు పెంపుదల చేస్తున్నట్లు ప్రకటన చేయాలని కోరుతూ మండల కేంద్రంలో ఐసిడిఎస్ ఉలవపాడు ప్రాజెక్టు ఆఫీస్ వద్ద నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఉలవపాడు ప్రాజెక్టు అధ్యక్షులు సిహెచ్ ఇందిరావతి డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద సిఐటియు జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు, జిల్లా నాయకుల జీవీబీ కుమార్ లు మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు లింగసముద్రం, గుడ్లూరు మండల అధ్యక్షులు బి మార్కయ్య, ఎస్ కె పద్మజ, సిఐటియు నాయకులు కత్తి బుజ్జమ్మ,కృష్ణకుమారి, కె శైలజ, వివిధ సెక్టార్ లీడర్లు జి అలివేణి,పద్మ, తిరుపతమ్మ, సి. హెచ్ పద్మజ, పద్మ, యు నాగలక్ష్మి, జయ, గీత, తిరుపతమ్మ, కోటేశ్వరి, మాలతి, పంతగాని ధనలక్ష్మి, శ్రావణి, ప్రశాంతి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు అంగన్వాడి ప్రాజెక్టు సమ్మె శిబిరం వద్ద శుక్రవారం ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కలారి వెంకటేశ్వర్లు, ముప్పరాజు కోటేశ్వరావు ,అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా నాయకులు ఎస్కే మున్వర్ సుల్తానా ,ఎస్కే మల్లికా ఎం పద్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్ ఏ గౌస్, టి వెంకట్రావు, ఎం ప్రసాద్, డి.రామ్మూర్తి, అంగన్వాడి ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు ఎస్‌కె రహమతున్నీసా, సరస్వతి, ప్రభావతి, ఉమా మహేశ్వరి, అంగన్వాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం తరపున అంగన్‌వాడీ సమ్మెకు ఆర్థిక సహాయం అందించారు.

కులగణన ప్రారంభం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచి మొదలైన కుల గణన మండలంలోని 11 గ్రామ సచివాలయాలకు సంబంధించి 171 వలంటీర్ల క్లస్టర్లలో శుక్రవారం ప్రారంభమైనట్లు ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ తెలిపారు. ఇందుకు సంబంధించిన సర్వేలో కుల, ఆర్థిక సామాజిక అంశాలు వలంటీర్ యాప్ ద్వారా నమోదు చేస్తారన్నారు. సర్వే సిబ్బందికి ఎటువంటి డాక్యుమెంట్స్ చూపించనవసరం లేదని మౌఖికంగా తెలియజేసిన అంశాలను మాత్రమే నమోదు చేస్తారని ఎంపిడిఒ తెలియజేశారు.

సర్వేలో సర్వర్ సమస్యలు



సర్వే చేపడుతున్న సిబ్బంది

ప్రజాశక్తి-ఉదయగిరి : మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఉదయం నుంచే కులగణన సర్వే ప్రారంభమైన గంట వ్యవధిలోని సర్వర్ సమస్యలతో సర్వే మరింతగా ఇబ్బందులకు దారితీసింది. అందులో భాగంగా బిట్-2 సచివాలయం పరిధిలో ప్రత్యేక ఎఎస్‌డబ్ల్యూ అధికారిణి ఆదిలక్ష్మి సమక్షంలో సచివాలయ సిబ్బంది వలంటీర్లతో సర్వేను ప్రారంభించారు. అనంతరం అమె మాట్లాడుతూ గ్రామవలంటీర్లు, సచివాలయ సిబ్బంది వారికి కేటాయించిన గృహాలను సందర్శించి సర్వే వేగవంతం చేయాలన్నారు. కుటుంబ యజమాని వివరాలు సేకరించి యాప్ నమోదులో కుటుంబ యాజమానులు సహకరించాలన్నారు. అలాగే కొన్ని చోట్ల సర్వర్ బిజీగా ఉండటంతో యజమాని, వలంటీరు థంబ్ సరిగా అప్లోడ్ కావడం లేదు. ఒక్కో వ్యక్తి వద్ద వివరాల సేకరణ, అప్లోడ్ అరగంట పైగా పడుతోందని సిబ్బంది తెలిపారు.

బకాయిలు చెల్లించాలని యుటిఎఫ్ ర్యాలీ



కావలిలో ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలని యుటిఎఫ్ రాష్ట్ర సంఘం ఇచ్చిన దశల వారీ పోరాటంలో భాగంగా ఆత్మకూరు పట్టణంలోని శుక్రవారం నిరసన ర్యాలీ చేపట్టారు. ఎల్ఐసి ఆఫీస్ దగ్గర నుండి మున్సిపల్ బస్టాండ్ వరకు సాగింది. ఈ ర్యాలీలో ఉద్యోగ ఉపాధ్యాయులు విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం మున్సిపల్ బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారం ఏర్పాటు చేశారు. అనంతరం యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.గంగాధర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పిఎఫ్ లోన్లు, సరెండర్ లీవ్ బకాయిలు, ఎపిజిఎల్ఐ వంటి పెండింగ్‌లో ఉన్న ఆర్థికబకాయిలు వెంటనే చెల్లించాలని, చెల్లించక పోతే పోరాటాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ వి.మల్లికార్జున మాట్లాడుతూ ఉపాధ్యాయులపై ప్రభుత్వం కక్ష సాధింపు ధోరణి మానుకోవాలన్నారు. ఉద్యోగులు దాచుకున్న పిఎఫ్ ఎపిజిఎల్ఐ వంటి పథకాల సొమ్మును ఇతర పథకాలకు మళ్లించడం సరికాదన్నారు. ఒకటో తేదీనే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆత్మకూరు, అనంతసాగరం, మర్రిపాడు, ఎఎస్‌పేట మండలాల యుటిఎఫ్ కార్యకర్తలు, విశ్రాంతి ఉపాధ్యాయులు లక్కు కృష్ణప్రసాద్, యుటిఎఫ్ మహిళా విభాగం నుంచిఎస్‌వి ప్రసూన, పి.రజనీ ప్రియ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి రూరల్ : యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఆర్‌డిఒ కార్యాలయం వద్ద నుండి ఐదు లాంతర్ల సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం. యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ బి.శ్రీదేవి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బి మాధవరావు, తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి పి మాధవ, కావలి యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్‌కె ముజీబ్ అహ్మద్, జి వేణుగోపాల్, జెవివి నేతలు కృష్ణారెడ్డి, యుటిఎఫ్ ఆడిట్ కమిటీ జిల్లా సభ్యులు దుర్గాప్రసాద్, జిల్లా ఫ్యామిలీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఐహెచ్ఎల్ ప్రసాద్, జలదంకి, కొండాపురం బోగోలు, లింగ సముద్రం, గుడ్లూరు యుటిఎఫ్ బాధ్యులు ర్యాలీలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : ప్రభుత్వం ఆర్థిక బకాయిలను వెంటనే విడుదల చేయాలని శుక్రవారం కోవూరు తాలూకా ఆఫీస్ సెంటర్ నుంచి బజార్ సెంటర్ వరకూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీనుద్దేశించి యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చలపతి శర్మ మాట్లాడుతూ తమ బకాయిలను వెంటనే విడుదల చేయని పక్షంలో ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఖాజావలీ, భారతి, రాష్ట్ర కౌన్సిలర్ సీనయ్య, కోవూరు, కొడవలూరు, విడవలూరు, అల్లూరు మండలాల అధ్యక్షులు రవిచంద్ర, మాలకొండయ్య వెంకటేశ్వర్లు రమణకుమారు, జెవివి నాయకులు భాస్కరావు, రహంతుల్లా, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు భారీగా తరలిన మండల వైసిపి శ్రేణులకు ఎంపిడిఒ డి.ఈశ్వరమ్మ జెండా ఊపి ప్రారంభించారు. శుక్రవారం మండలం నుండి సామాజిక సమత సంకల్ప సభకు భారీ సంఖ్యలో వైసిపి శ్రేణులు తరలి వెళ్లారు. విజయవాడలో భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆవిష్కరణకు బయల్దేరిన వైసిపి నాయకులకు కార్యకర్తలకు మండల కన్వీనర్ సిఎం ఓబుల్ రెడ్డి సభకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అంబేద్కర్ 120 అడుగుల విగ్రహం ఏర్పాటు చేయడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈనలేని కృషి చేశారని విగ్రహాన్ని విజయవాడ నడిబొడ్డులో ఏర్పాటు చేశారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం అందిస్తున్న ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. కార్యక్రమంలో ఎంఇఒ తోట శ్రీనివాసులు, ఇఒపిఆర్‌డి మల్లికార్జున్, సర్పంచులు,

విజయవాడకు తరలిన వైసిపి శ్రేణులు

ఎంపిటిసిలు మండల ప్రజా ప్రతినిధులు, వైసిపి క్రిస్టియన్, మైనార్టీ నాయకులు అశోక్, ప్రసాద్, వైసిపి కార్యకర్తలు, అంబేద్కర్ అభ్యుదయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని పలు గ్రామాల నుండి 43మంది విజయవాడలో జరుగుతున్న డాక్టర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకి శుక్రవారం వెళ్లినట్లు ఎంపిడిఒ చేవూరు శ్రీదేవి తెలిపారు. వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు : బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌కు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సముచిత స్థానం కల్పించారని డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు కొనియాడారు. విజయవాడలో స్వరాజ్ మైదానంలో ఆవిష్కరిస్తున్న అతిపెద్ద అంబేద్కర్ విగ్రహ కార్యక్రమానికి మండలం నుంచి బయల్దేరిన మూడు బస్సులను నార్త్ రాజుపాలెంలో శుక్రవారం ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఎంపిడిఒ పి సుబ్రహ్మణ్యం, ఎంపిపి జి జ్యోతి, ఎంఇఒ ఎన్ అంకయ్య, సర్పంచ్ బి సుప్రియ, ఎంపిటిసి ఎన్ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు జిజాలయ్య, రాధాకృష్ణ, మండల రిసోర్స్ కోఆర్డినేటర్ వి మనోజ్ కుమార్, నాయకులు బండి పెంచలయ్య, బొచ్చు శ్రీనివాసులు, జి సునీల్, అల్లం సత్యం యాదవ్, ఆర్ వేణు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : విజయవాడ నడిబొడ్డున నిర్మించిన బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం చరిత్రలో నిలిచిపోయే అంశమని ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బోగోలు మండలంలోని వైసిపి నాయకులు విజయవాడకు బస్సులో బయల్దేరారు. కార్యక్రమంలో బోగోలు మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, ఎకె సుందర్‌రాజ్, అంకులయ్యా, పాపయ్య, ప్రసాద్, భాస్కర్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు పంపిణీ



నగదు అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-వరికుంటపాడు

సంక్రాంతి పండుగ సందర్భంగా మండల కేంద్రమైన వరికుంటపాడులో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలు మూడు రోజులపాటు జరిగాయి. ఈ పోటీలలో ఐదు జట్లు పాల్గొన్నారు. వరికుంటపాడు కింగ్స్ విన్నర్స్ గానూ, వరికుంటపాడు ఛాలెంజర్స్ రన్నర్స్ గానూ నిలిచారు. వారికి కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ తరపున విన్నర్స్‌కు రూ.10వేలు, రన్నర్స్‌కు రూ.5వేల చొప్పున అందజేశారు. ఈ నగదును ట్రస్ట్ ఆధ్వర్యంలోనే ఫోరం రాష్ట్ర ఈసీ మెంబర్ చల్లగాలి వెంకట్ మోహన్ అందజేశారు.

కెవిపి రామచంద్రరావుకు సత్కారం



ప్రజాశక్తి-ఉదయగిరి : కెవిపి రామచంద్ర రావుకు కాంగ్రెస్ పార్టీ ఉదయగిరి నియోజకవర్గ యువనేత సోము అనిల్ కుమార్ రెడ్డి జ్ఞాపిక బహూకరించి సత్కరించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ పార్టీ సీనియర్ నేత, మాజీ రాజ్యసభ సభ్యులు కెవిపి రామచంద్రరావుకు సోము అనిల్ కుమార్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి హైదరాబాదులోని కెవిపి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశామన్నారు. అనంతరం రామచంద్ర రావుకు శాలువా కప్పి, చిరు జ్ఞాపిక ఆయనకు బహూకరించారు. ఈ సందర్భంగా కెవిపి సేవలను అనిల్‌కుమార్ రెడ్డి కొనియాడారు. మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కెవిపి రామచంద్రరావు ప్రభుత్వ సలహాదారునిగా పనిచేయడం జరిగిందన్నారు. ఆ సమయంలో వైఎస్‌ఆర్‌కు అనేక అమూల్యమైన సలహాలను ఇచ్చి, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావడంలో కెవిపి కృషి ఎనలేనిదని ఆయన గుర్తు చేశారు.

పోస్టల్ సర్వీసులపై అవగాహన

ప్రజాశక్తి-వరికుంటపాడు : వరికుంటపాడు గ్రామ పంచాయతీలో కనియంపాడు గ్రామంలో పోస్టల్ శాఖలో ఉన్న సర్వీస్‌లను ప్రజలకు తెలియపరిచే ప్రక్రియను గ్రామ సర్పంచ్ కొండేపోగు దిలీప్ కుమార్, బిపిఎం శ్రీలత, ఎబిపిఎం మనీషా కలిసి గ్రామంలో ప్రతి కుటుంబానికి స్కీం వివరాలు వివరంగా తెలియజేశారు. ముఖ్యంగా సుకన్య సమృద్ధి యోజన పథకం ఆడ పిల్లలకు వరం లాంటిది అని సర్పంచ్ తెలియజేశారు.

దళితులు మోసపోరు..

ప్రజాశక్తి-కావలి

కావలి నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బా నాయుడు ఆదేశాల మేరకు టిడిపి ఎస్‌సి నేతలతో శుక్రవారం పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం పెట్టడం మంచిదే కానీ దళిత గిరిజన సంక్షేమ పథకాలు రద్దు చేసి, 125 అడుగుల కిందకు తొక్కడం న్యాయమా జగనన్న అని ప్రశ్నించారు. సమావేశంలో పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, కావలి నియోజకవర్గ ఎస్‌సిసెల్ అధ్యక్షులు దావులూరి దేవకుమార్, పట్టణ ఎస్‌సిసెల్ అధ్యక్షులు అక్కిలిగుంట సూర్యప్రకాష్, రాష్ట్ర ఎస్‌సిసెల్ అధికార ప్రతినిధి ఆత్మకూరి నాగరాజు, ఎస్‌సిసెల్ నాయకులు బాలఅంకయ్య, ఇనగంటి అనిల్, బాబు, కిరణ్, మోడేగుంట శ్రీనివాసులు, పొట్లూరు శ్రీనివాసులు, సునీల్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

Before The Hon'ble III Addl. Motor Accidents Claims Tribunal : Nellore.

I.A.No.324/2023

M.V.O.P.No.473/2019

M/s. United India Insurance Company Ltd., Rep. by its Divisional Manager, Nellore City. - Petitioner / 3rd Respondent

Vs

1. Peta Lalithamba
2. Peta Kumaraswamy (died)
- Respondents / Claimants
3. Y.Penchala Reddy
4. PTR Brothers Projects,
Rep.by **N.Mallikarjuna Reddy**
- Respondents/Respondents 1& 2
5. Kethi Krishna Reddy
6. Paidala Thirupathi Reddy
- Proposed Parties

Notice to 5th Respondent

Kethi Krishna Reddy, Son of **Parandhamareddy,** Resident of Akbarbad Village, A.S.Peta Mandal, SPSR Nellore District. Presently residing at Reddypalem Village, Buchireddypalem Mandal, SPSR Nellore District.

పై నెంబరున పిటిషనరు / 3వ రెస్పాండెంట్, మిమ్మల్ని ప్రపోజ్డ్ పార్టీ (5వ రెస్పాండెంట్) గా చేర్చమని కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో 5వ రెస్పాండెంట్ అయిన మీకు నోటీసు నిమిత్తం **తే24-01-2024ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎన్.శ్రీనివాసులు రెడ్డి, బి.ఎస్‌సి., బి.ఎల్.,
పిటిషనర్ / 3వ రెస్పాండెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore

O.S.No. 607 / 2019

Indian Bank, Nellore Branch, Trunk Road, Nellore, Represented by its **Manager** - Plaintiff

Vs

SD.Shabana - Defendant

Notice

To,
SD.Shabana, Wife of **Amjhd,** resident of Door No.20/1378/2, Kotamitta, Nellore.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే24-01-2024ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **94403 90245**

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore

O.S.No. 458 / 2021

UCO Bank, Brindavanam Branch, Nellore City, Represented by its **Branch Manager** - Plaintiff

Vs

Abbineni Kowsalyamma - Defendant

Notice

To,
Abbineni Kowsalyamma,
W/o **Suryanarayana,** residing at Flat No.3906, Block No.E, YSR Nagar, Kothur, Nellore Bit-1, SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే24-01-2024ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **94403 90245**

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore

O.S.No. 140 / 2023

Canara Bank, Brindavanam Branch, Nellore City, Represented by its **Branch Manager** - Plaintiff

Vs

1. Thamalapaku Bujji
and another - Defendants

Notice

To,
D1.**Thamalapaku Bujji,** Wife of Late **Paramesh,** residing at D.No.11/831, Boggula Street, Santhapet, Nellore-1.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే22-01-2024ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **94403 90245**

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore

O.S.No. 356 / 2021

UCO Bank, Brindavanam Branch, Nellore City, Represented by its **Branch Manager** - Plaintiff

Vs

Mohammad Jeenath - Defendant

Notice

To,
Mohammad Jeenath,
W/o **Ansaer,** residing at Flat No.3990, Block No.E, YSR Nagar, Kothur, Nellore Bit-1, SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే24-01-2024ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **94403 90245**

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore

O.S.No. 362 / 2021

UCO Bank, Brindavanam Branch, Nellore City, Represented by its **Branch Manager** - Plaintiff

Vs

Md.Parveen - Defendant

Notice

To,
Md.Parveen, W/o **Fazeel,** residing at Flat No.3983, Block No.E, YSR Nagar, Kothur, Nellore Bit-1, SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే24-01-2024ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **94403 90245**

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore

E.P.No. 33 / 2019

O.S.No.481 / 2017

M/s. State Bank of India, Nellore Branch, Situated at RASMECCC & SARC Vedayapalem, Nellore, represented by its **Branch Manager.**
- D.Hr. / Plaintiff

Vs

Nanda Chandrasekhar
- J.Dr./1 st Defendant

Notice

To,
Nanda Chandrasekhar, S/o **Sundaraj,** residing at D.No.27-1-583, Aditya Nagar, 1st Street, Childrens Park, Nellore-2, SPSR Nellore District.

పై నెంబరున డిక్రీ హోల్డరు డిక్రీ బాకీ రాబట్టుకొనుటకు మిమ్మల్ని సివిల్ చెరసాలకు పంపమని కోరుతూ పై తెలిపిన కోర్టులో ఇ.పి. దాఖలు చేసియున్నారు. సదరు ఇ.పి.లో మీకు ఆర్డర్ 21, రూల్ 37 నోటీసు నిమిత్తం **తే24-01-2024ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జి.వి.ఎల్.నాగమణి, బి.ఎ., బి.ఎల్.,
డిక్రీ హోల్డర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.



అంబేద్కర్ విగ్రహావిష్కరణకు తరలిన జనం

ప్రజాశక్తి-వలేటివారిపాలెం

డాక్టర్ బిఆర్. అంబేద్కర్ సామాజిక న్యాయ మహాశిల్పం అంబేద్కర్ 125అడుగుల ఆవిష్కరణకు ప్రజలు తరలివెళ్లారు. కార్యక్రమంలో భాగంగా మండలంలోని పోకూరు గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం విజయవాడ స్వరాజ్ మైదానం లో అంబేద్కర్ విగ్రహం, అంబేద్కర్ స్మృతి వనంను ప్రారంభించనున్న కార్యక్రమానికి మండలం నుంచి బయలుదేరారు. కార్యక్రమంలో వైసీపీ మండలపార్టీ అధ్యక్షులు పరిటాల వీరాస్వామి, ఎంపిడిఓ రఫిక్ అహ్మద్, పర్రె కనకరత్నం, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

విజయవాడలో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 125 అడుగుల భారీ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి శుక్ర వారం మండలం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలి వెళ్లారు. వైసీపీ మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్ సారథ్యంలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన 125 అడుగుల అంబే ద్కర్ విగ్రహావిష్కరణకు మండల కేంద్రం నుంచి ప్రజాప్రతినిధులు, నాయకులు, అంబేద్కరిస్టులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా శంకరయ్య గౌడ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తాము పాలుపంచుకుంటున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతిని ధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జనసేన నాయకులు

150 మంది జనసేనలో చేరిక

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

స్థానిక సుబేదార్ పేటలోని జనసేన సిటీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కునుకుల కిషోర్ సమక్షంలో జనసేన పార్టీలో సన్నాయి పవన్,సాజిత్,బలరాం, రోషన్ ఆధ్వర్యంలో దాదాపు 150 మంది యువత జనసేన పార్టీలో చేరింది.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ జనసేన కండువా కప్పి సాదరంగా ఆహ్వానించి సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ తరఫున ప్రతి గడపకు పవన్ కళ్యాణ్ పార్టీ నిర్ణయాలు తీసుకు వెళ్ళవలసిందిగా పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువత అంతా కూడా పవన్ కళ్యాణ్ వెనుకే నడుస్తుంది..రానున్న ఎన్నికల్లో ప్రజాప్రభుత్వం ఏర్పడుతుందన్నారు.కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, షాజహాన్, సన్నాయి పవన్, సాజిద్, రోషన్, బలరాం పాల్గొన్నారు..

ఇస్కపాలెంలో మౌలిక వసతులు కరువు..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మూడు నెలల నుంచి పంచాయతీ కార్యదర్శి పత్తా లేక పోవడంతో అభివద్ధి అటకెక్కింది. ఫలితంగా కనీస అవసరాలకు నోచుకోక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వైనమిది. వివరాల్లోకి వెళితే.. మండలంల్నోఇ ఇస్కపాలెం పంచాయతీకి సంబంధించిన పంచాయతీ కార్యదర్శి సెలవులో వెళ్లారు. ఈ నేపథ్యంలో ఆమె స్థానంలో పాపిరెడ్డిపాలెం పంచాయతీ కార్యదర్శి ప్రసాద్‌కి అధికారులు ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యదర్శి పత్తా లేకుండా పోయాడు. దాంతో మూడు నెలల నుంచి ఈ పంచాయతీలో కనీస మౌలిక వసతులు తాగు నీరు, విద్యుత్, పారిశుధ్యం అటకెక్కాయి. గ్రామంలో ఉన్న 50 వీధిలైట్ల లో దాదాపు 25కు పైగా బల్బులు కాలిపోయాయి. వీటి స్థానంలో కొత్త బల్బులు ఏర్పాటు చేయాలంటే కార్యదర్శి బిల్లు పెట్టాలి. దాంతో రాత్రి సమయాల్లో సంచరిస్తున్న విష పురుగుల కాట్లకు ఎక్కడ బలి కావాల్సివస్తుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.సమస్యను పరిష్కరించాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు.

లెనిన్‌ను అవమానిస్తావా ఖబడ్దార్ త్రివిక్రమ్

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు



మహనీయుడు లెనిన్‌ని అవమానిస్తావా ఖబడ్దార్ అంటూ ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజా సినీ దర్శకులు త్రివిక్రమ్ శ్రీని వాస్‌ను హెచ్చరించారు. లెనిన్ కారల్ మార్క్స్, లెనిన్ వం టి మహనీయుల పేర్లను గుంటూరు కారం మూవీలో విలన్స్‌కి పెట్టి అవమానపరచడాన్ని నిరసిస్తూ శుక్రవారం మండలంలోని నరుకూ రు సెంటర్లో త్రివిక్రమ్ శ్రీనివాస్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఆటో యూనియన్ అధ్యక్షులు నాసిన పరశు రామయ్య అధ్య క్షతన జరిగిన ఈ కార్యక్రమం లో రాజా పాల్గొన్నారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయులు లెనిన్, కారల్ మార్క్స్ వంటి మహనీయుల పేర్లను గుంటూరు కారం మూవీలో విలన్స్‌కి పెట్టి అవమానపరచడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు మూడు రోజులలో లెనిన్ శత జయంతి ఉత్సవాలు ప్రపంచమంతా జ రుపుకునే తరుణంలో త్రివిక్రమ్ శ్రీనివాస్ మహనీయులను విలన్స్‌గా చూపించడం చరిత్ర తెలియకపోవడమేనని విమర్శించారు. గుంటూరు కారం మూవీలో విలన్ల పేర్లను మార్చాలని సెన్సార్ బోర్డు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఆటో యూనియన్ నా యకులు వెంకట శేషయ్య, దయాకర్, చిన్న, యాసిన్, శీను, నారాయణ, లక్ష్మయ్య, రఘు జనార్ధన్, రోడ్డు మార్జిన్ వ్యా పారస్తులు జయమ్మ, పోలమ్మ, తులసమ్మ పాల్గొన్నారు.

ఎంపి ఆదాలపై దుష్ప్రచారం తగదు..

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

నెల్లూరు ఎంపి, రూరల్ నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి పై కొంతమంది వ్యక్తులు, ప్రతిపక్ష పార్టీలకు చెందినవారు పార్టీ మారుతున్నారనే దుష్ప్రచారం చేస్తున్నారని 41వ డివిజన్ కార్పొరేటర్ విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం నగరంలోని ఆమె స్వగృహంలో విలేకరులతో మాట్లాడారు. రూరల్ నియోజకవర్గంలో ఆయన వైసీపీ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కోట్లాది రూపాయల అభివద్ధి పనులు చేపట్టారని తెలిపారు. అభివద్ధిని దెబ్బతీసేందుకు పార్టీ ఫిరాయింపు అనే దుష్ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అభివద్ధి ప్రదాత ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డిపై దుష్ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. సమావేశంలో డివిజన్ వైసిపి నేత కువ్వాకొల్లు బాబ్జీ, పల్లాల ప్రసాద్, ఏడుకొండలు, గోపి, సుధాకర్ నాయుడు, రాము తదితరులు పాల్గొన్నారు.

జాతీయ యువజన వారోత్సవాలు

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

"జాతీయ యువజన వారోత్సవాల"లో చివరి రోజు 19వ తేదీ శుక్రవారం నారాయణపురం (దక్షిణమిట్ట) గ్రామంలో యువజన వారోత్సవాల "అవగాహన ర్యాలీ" డాక్టర్ చీదరాల చెన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ప్రపంచంలోని దేశాలలో భారతదేశంలో మాత్రమే "ఉక్కునరాలు, ఇనుప కండరాలు" కలిగిన యువత దేశ జనాభాలో 60శాతం పైగా కలిగిన ఉన్న దేశం మనదే అన్నారు. యువకులు "స్వామి వివేకానంద" నుండి స్ఫూర్తి ని పొంది, క్రీడలలో రాణించి దేశ రక్షణ లో ముందుండి దేశభక్తి ని పెంపొందించుకుని, భవిష్యత్ ను అర్థవంతంగా చేసుకొని ముందుకు సాగాలన్నారు. అనంతరం యువతకు క్రీడా సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో యువకులు, గ్రామపెద్దలు,పాల్గొన్నారు.

బిసిల సంక్షేమమే ధ్యేయం

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని సౌత్ మోపూరు గ్రామంలో శుక్రవారం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సూచనలమేరకు జయహో బి. సి. కార్యక్రమం నిర్వహించిన టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి నెల్లూరు నగర నడిబొడ్డున బి.సి. సోదరులకు బి.సి. భవన్ కావాలని ఆకాంక్షించిన వ్యక్తి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. బీసీ భవన్ కోసం కింది స్థాయి అధికారి నుండి ముఖ్యమంత్రి వరకు అనేకసార్లు



మాట్లాడుతున్న కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి

తిరిగిన ఉపయోగం లేకుండా పోయిందన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు కొండూరు పోలిశెట్టి పి ఎల్ రావు ఉప్పు భాస్కర్ షేక్ సుభాన్ మండల కన్వీనర్ మముజుల ప్రదీప్, టిడిపి నాయకులు ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి, క్లస్టర్ ఇంచార్జిలు జలదంకి సుధాకర్, సాబీర్ ఖాన్, ఎం.పీ.టీ.సీ. రాపూరు చెంచమ్మ, టిడిపి నాయకులు రాపూర్ శేఖర్, సుధాకర్ గౌడ్, శివయ్య నరసయ్య,పముజుల గోపాలయ్య, తుళ్లూరు రామయ్య, పడవల మురళి, తిప్పన కామాక్షయ్య, గుంజి రవి, సుధాకర్,చీమల సుధాకర్, పెలురు రవీంద్ర, పెంచలయ్య, వినీకల సుధాకర్, వెంకటేశ్వర్లు, మనీ, బాట్ట కార్తిక్, మహేంద్ర, జక్కల సుబ్బయ్య, పముజుల శ్రావణ్,పముజుల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్జి

వృద్ధులను నిర్లక్ష్యం చేయొద్దు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు


వృద్ధులను నిర్లక్ష్యం చేయొద్దని సీనియర్ సివిల్ జడ్జి వాణి సూచించారు. బిడ్డలను పెంచి ప్రయోజకులను చేసిన తల్లిదం డ్రులను వద్ధాప్యంలో నిర్లక్ష్యం చేయరాదని తెలిపారు. తల్లిదండ్రులను వద్ధులను సీనియర్ పౌరులను, బంధువులు నిర్లక్ష్యం చేయడం, ఇంటి నుంచి బయటకు గెంటి వేయడం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వద్ధాప్యంలో నిర్లక్ష్యంకు గురైన వారి భద్రత కోసం 2007 సంవత్సరంలో తల్లిదండ్రుల సీనియర్ సిటిజన్ల పోషణ సంక్షేమ చట్టం అమలులోకి వచ్చిందని పే ర్కొన్నారు. కోర్టు ద్వారా పరి ష్కరించుకోవ డానికి అధిక కాలం పట్టడమే గాక అధిక శ్రమ ఖర్చులతో కూడిందన్నారు. ఈ నేపథ్యంలో సాధారణ ప్రజలు ఖర్చును భరించలేరని చెప్పారు. 39 (రాజ్యాంగ అధికరణ ప్రకారం ప్రభుత్వం చట్టం ద్వారా నిర్దిష్టమైన ప్రణా ళికలతో ప్రజలకు ముఖ్యంగా ఆర్థికంగా, సామా జికంగా వెను కబడిన వర్గాలకు, నిరక్షరాస్యులకు, వికలాంగులకు ఉచిత న్యాయ సహాయం అందజేయాలన్న దిశలో ప్రభుత్వం 1987 సంవ త్సరంలో న్యాయ సేవధికార సంస్థల చట్టాన్ని రూ పొందించ్చిదని ఆమె తెలిపా రు. అనంతరం బాల్య వివాహాల నిషేధం గురించి వివరించారు. బాలుడికి, బాలికకు 18 సంవత్సరములు నిండకుండా వివాహం జరిగితే అది చట్ట ప్రకారం నేరమని స్పష్టం చేశారు. ప్రామిసరీ నోటు గురించి వివరిం చారు. కార్యక్రమంలో పారా లీగల్ వలంటరీ వెంకయ్య, శైలజ, పసుపులేటి శేషయ్య తదితరులు పాల్గొన్నారు.



బాబు ష్యూరిటీ..భవిష్యత్తు గ్యారెంటీ

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

ఏడివిజన్ కి వెళ్లినా... 80 ఏళ్ల వద్ధుల నుంచి...చిన్న పిల్లల వరకు ఒకటే మాట అంటున్నారని... తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే...మా భవిష్యత్, బాగుపడుతుందని...అంటుండడం చాలా సంతోషంగా ఉందని మాజీ మంత్రి పొంగూరు నారాయణ కుమార్తె డాక్టర్ పొంగూరు సింధూర తెలిపారు. బాబు ష్యూరిటీ – భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా 44 డివిజన్ పోస్ట్ ఆఫీస్‌లో, శ్రీ ఆంజనేయస్వామి టెంపుల్ తదితర ప్రాంతాల్లో శుక్రవారం పర్యటించారు. ముందుగా... డివిజన్ నాయకులు ఆమెకి ఘన స్వాగతం పలికారు.కార్యక్రమంలో 44వ డివిజన్ అధ్యక్షుడు ఏడు కొండలు, వాణిజ్య విభాగ అధ్యక్షుడు దర్శి హరికష్ణ, తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న దృశ్యం

బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి-వలేటివారిపాలెం

మండలంలోని పోలినేనిపాలెం గ్రామంలో ఎండ్లూరి ఆంజనేయులు ఆధ్వర్యంలో జరిగిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంటు ఫైనల్స్ జరిగింది. కూనిపాలెం పోలినేని పాలెం మేనేజ్‌మెంట్ టీం ఫైనల్స్ మొదటి బహుమతి కూనిపాలెం, రెండవ బహుమతి పోలినేని పాలెం దక్కించుకుంది.ఈ బహుమతులను ఎండ్లూరి హనుమంతు, గాజులవర్తి మాల్యాద్రి అందజేశారు.